నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | డిసెంబర్ 08, 2023 | www.navatelangana.com

నూతన అసెంబ్లీ స్పీకర్ కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



మహమ్మదాబాద్: ఇటీవల జరిగిన ఎన్నికల్లో వికారాబాద్ నియోజకవర్గ గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కు తెలంగాణ శాసనసభ స్పీకర్ గా ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం. మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఈ పవన్, జడ్చర్ల మండలం లింగంపేట్ మాజీ సర్పంచ్ యాదయ్య, బాలనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆరేళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎనుముల రేవంత్‌రెడ్డి అనునేను

- ముఖ్యమంత్రి పీఠంపై పాలమూరు బిడ్డ
- మరో మంత్రి జూపల్లి ప్రమాణస్వీకారం
- మంత్రివర్గ విస్తరణలో మరొకరికి అవకాశం
- అంచెలచలుగా ఎదిగి సిఎంగా రేవంత్‌రెడ్డి
- సంబరాల్లో ఉమ్మడి జిల్లా ప్రజలు
- ఆరు గ్యారంటీలపై ఆశల్లో జిల్లా ప్రజలు




కొడంగల్ ఎమ్మెల్యే పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌సెక్రటరి ఆహ్వానం మేరకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు మంత్రి మండలిలో చోటు దక్కింది. అంచెలంచెలుగా ఎదిగి రేవంత్ రెడ్డి సిఎం కావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన జూపల్లికి చోటు దక్కింది.వీరి సారధ్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధి జరుగుతోందని పలువురు తెలిపారు. కాంగ్రెస్ అమలు చేసే సంక్షేమ పథకాల అమలుపై ఆశగా ఎదురు చూస్తున్నారు.

నవెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎనుముల రేవంత్‌రెడ్డితో పాటు మంత్రిగా జూపల్లి కృష్ణారావు ప్రమాణ స్వీకారం చేయడంతో ఉమ్మడి జిల్లాలో సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా రేవంత్ స్వంత గ్రామం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి వంగూరు, అచ్చంపేట, కల్వకుర్తి, మొదటి సారి జడ్పీటీసిగా గెలిచిన మిడ్జిల్ ప్రజలు ఆనందోత్సవాలలో మునిగితేలారు. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన కొడంగల్ ప్రజలు వికారాబాద్ జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గం అయిన కొల్లాపూర్, వనపర్తిలోనూ బానాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి పట్ల ప్రజలు ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి జిల్లా వాసి కావడంతో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలు నమ్ముతున్నారు.

లాల్ బహుదూర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధి,రాహుల్‌గాంధి, ప్రియాంకలు హాజర య్యారు. అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది కార్యకర్తలు, అభిమానులు, నాయకులు హాజ రయ్యారు. ప్రమాణ స్వీకారంలో రేవంత్‌రెడ్డి సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఉప ముఖ్య మంత్రిగా బట్టి విక్రమార్క మంత్రులుగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీదర్, పోన్నం ప్రభాకర్, కొండసురేఖ, సీతక్క అనుసూయ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావులు ప్రమాణ స్వీకారం చేశారు.



చిగురిస్తున్న ఆశలు

జిల్లాలో కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆశలు నెరవేరుతాయని నమ్ముతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వారు అకాంక్షిస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను పూర్తి చేసి చివరి ఆయకట్టుకు సాగునీరు ఇస్తారన్న బరోసా వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు ద్వారా అనేక మంది నిరుద్యోగుకు ఉపాధి లభిస్తోందన్న ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారటీలను అమలు చేయాలని కోరుతున్నారు. రెండు లక్షల రుణమాఫి, రూ. 500లకే గ్యాస్, ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు బరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ. 15వేలు వంటి పథకాలు సకాలంలో అమలు చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆనందోత్సవాల మధ్య సంబరాలు జరుపుకుంటున్నారు.



పాలమూరు బిడ్డకు పట్టాభిషేకం

తెలంగాణ రాష్ట్ర సీఎంగా రేవంత్‌రెడ్డి

- జడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ..
- రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు
- విద్యార్థి దశ నుంచే దూకుడు తనం
- వేగంగా పై పైకి ఎదిగిన నేత
- తన రాజకీయ చరిష్మతో కాంగ్రెస్ చరిత్రను మార్చిన ఘనత
- సామాన్యుడు సైతం చరిత్రను సృష్టించగలడని నిరూపణ
- రాజకీయాల్లోకి వచ్చే యువతకు స్ఫూర్తి

సామాన్యుడు తలచుకుంటే చరిత్రను తిరుగరాయగలడు అన్నదానికి నిదర్శనం అతడు. కష్టపడితే ఫలితం దక్కుతుందని నిరూపించాడు. పక్కా వ్యూహాలు రచిస్తే శత్రువు ఎంతటి శక్తి వంతుడైనా కూల్చొచ్చని రుజువు చేసిన రాజకీయ చాణక్యుడు. ఎన్నో సవాళ్ల మధ్య టీపీసీసీ బాధ్యతలు చేపట్టి.. పాతాళంలో ఉన్న పార్టీకి ప్రాణం పోసిన భగీరథుడు. సంకల్ప బలం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని మరోసారి నిరూపించాడు. స్థానిక ప్రజా ప్రతినిధి నుంచి సీఎం స్థాయికి ఎదిగాడు. అతడే ఎనుముల రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలో రెండు రోజులుగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యం కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి ఎవరు అనేదానిపై నిర్ణయం తీసుకున్నది. భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రె డ్డిల సమక్షంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ రేవంత్‌రెడ్డి పేరును ముఖ్యమంత్రిగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎనుముల రేవంత్‌రెడ్డిపై కథనం.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ పాంతీయ ప్రతినిధి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో రాష్ట్రంలో కాంగ్రెస్ కష్టాల ఊబిలోకి కురుకుపోయిన విషయం తెలిసిందే. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ కతం అనుకున్న సమయంలో టీపీసీసీ బాధ్యతలను ఆ పార్టీ అధిష్టానం రేవంత్‌రెడ్డికి అప్పగించింది. అయితే టీడీపీ నుంచి వచ్చిన రేవంత్‌రెడ్డికి ఎట్లా టీపీసీసీ బాధ్యతలు ఇస్తారని.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున్న రేవంత్‌రెడ్డిని వ్యతిరే కించారు. ఎన్నో సవాళ్ల మధ్య టీపీసీసీ బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి.. గ్రూప్ రాజకీయాలకు చెక్ పెట్టేందుకు పక్క ప్రణాళికలతో ముందుకు వెళ్లారు. అయితే టీపీసీసీ బాధ్యతలు తీసుకున్న సమయంలోనే దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు నియోజకవర్గాల్లో వచ్చిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం కావడంతో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అవకాశం లేదన్న నిర్ణయానికి ప్రజలు వచ్చారు. ప్రజల ఆలోచనను మార్చే విధంగా.. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి తన వాక్చాతుర్యంతో ప్రజలను కాంగ్రెస్ వైపు ఆలోచించే దిశగా ప్రయత్నం చేసి విజయం సాధించారు. ప్రత్యర్థి పార్టీల ఎత్తుగడలను పసిగట్టి వాటిని ఎక్కడిక్కడ చిత్తు చేసే వ్యూహాలతో ముందుకు వెళ్లారు. ఇలాంటి సమయంలో ఎన్ని కేసులు ఎదురైనా జైలుకు సైతం వెళ్లి.. తనను నమ్ముకున్న వారికి ధైర్యం చెప్పుతూ తన లక్ష్యం కోసం ముందుకు సాగారు.

సాధారణ నాయకుడి నుంచి సీఎం

సాధారణ నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్తానాన్ని ప్రాంరంభించిన రేవంత్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధి నుంచి సీఎం దాకా ఎదిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఏ రాజకీయ పార్టీ టికెట్ ఇవ్వకపోతే.. తన పట్టుదలతో తన లక్ష్యం నేరవేర్చుకోవడానికి పట్టు వీడువని విక్రమార్కుడిలా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి జడ్పీటీసీగా విజయం సాధించారు. అప్పటి నుంచి తాను అనుకున్న లక్ష్య సాధన కోసం ఎన్నీ కష్టాలు వచ్చినా వాటిని ఎదురించి తనకు తానే సాటిగా నిరూపించుకుంటూ రాజకీయంగా ఎదిగారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి అక్కడ కూడా విజయం సాధించారు.

ఈ క్రమంలో రేవంత్ రాజకీయ చరిష్మను గమనించిన టీడీపీ అధినేత చంద్రబాబు టీడీపీలోకి ఆహ్వానించారు. 2009లో టీడీపీ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చింది. అయితే ఇక్కడ ఎన్నికలకు నోటిఫికేషన్ వారం రోజుల ముందు టికెట్ ఇచ్చినప్పటికీ.. నాన్ లోకల్ అభ్యర్థి అయినప్పటికీ.. తన రాజకీయ చరిష్మతో ఆ ఎన్నికల్లో విజయం సాధించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తరువాత జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికలు 2014లో కూడా రేవంత్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకున్న పరిణామాల్లో భాగంగా 2017లో టీడీపీకి రాజీనామా చేసి.. కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన రేవంత్‌రెడ్డి ఆధిష్టానం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించింది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన మార్క్‌ను చాటుకున్నారు. 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బరిలో నిలిచి ఓటమి చెందారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు.

రాష్ట్రంలో టీపీసీసీ మార్పులో భాగంగా రేవంత్‌రెడ్డి పేరు తెరమీదికి వచ్చింది. అయితే కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేవంత్‌రెడ్డికి టీపీసీసీ ఇవ్వడానికి నిరాకరించారు. అయినా అధిష్టానం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ బాధ్యతలు అప్పగించడంలో వెనకడుగు వేయలేదు. 26 జూన్ 2021న టీపీసీసీ అధ్యక్షుడి బాధ్యతలు రేవంత్‌రెడ్డికి అప్పగించింది.

రేవంత్ రెడ్డి 2021 జిల్లా 7న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వివరాలు ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికలు 2023లో కొడంగల్, కామారెడ్డి నియోజకవర్గాల నుండి పోటీ చేశారు. 2023 ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని ఓడించి 30 వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. కొడంగల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏ మంత్రి పదవీ చేయని రేవంత్‌రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి అయ్యాడు.

కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం తర్వాత తెలంగాణలో చతికిల పడింది. వందల ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ తెలంగాణలో కనుమరుగవుతుందా పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్న సమయంలో కాంగ్రెస్‌పై ఉన్న అభిమానంతో కొంతమంది ప్రజలు గెలిపించారు. గెలిచినవారు ప్రజలకు హ్యాండ్ ఇచ్చి బీఆర్ఎస్‌లో చేరడంతో ప్రజల్లో కాంగ్రెస్‌పై పూర్తిగా నమ్మకం సన్నగిల్లింది. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో దూకుడును చూసిన అధిష్టానం రేవంత్‌రెడ్డికి ఫిదా అయ్యింది. దీంతో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు రేవంత్‌రెడ్డికి ఇచ్చారు. కాంగ్రెస్ కష్టాల్లో కూరుకుపోయిన సమయంలో రేవంత్‌రెడ్డిని అధిష్టానం 2021 జూన్ 26న టీపీసీసీ అధ్యక్షులుగా నియమించింది. పీసీసీ బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి.. పక్కా ప్రణాళికలు పార్టీకి జీవం పోసి తెలంగాణలో కాంగ్రెస్ స్పీడ్ పెంచి.. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చారు.

కుటుంబ నేపథ్యం :

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో 8 నవంబర్ 1969 సంవత్సరంలో రేవంత్ జన్మించారు. తండ్రి నరసింహారెడ్డి, తల్లి రామచంద్రమ్మ కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్‌రెడ్డి అన్న కూతురు గీతను వివాహం చేసుకున్నాడు. రేవంత్‌కు కూతురు ఉంది.

విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి..

మహబూబ్‌నగర్‌కు చెందిన రేవంత్ రెడ్డి చిన్ననాటి నుంచి రాజకీయాల పట్ల ఆసక్తి కనబరిచేవారు. డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేశారు. అప్పటి నుంచి రాజకీయాల్లో మక్కువతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధి నుంచి సీఎం స్థాయికి ఎదిగారు.

కొడంగల్‌లో సంబురాలు

తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దాంతో కోడంగల్‌లోని రేవంత్ రెడ్డి ఇంటి దగ్గరకు పెద్ద ఎత్తున కార్యకర్తలు చేరుకొని టపాకాయలు పేల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని సంబురాలు జరుపుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గ్రామ గ్రామానా టపాకాయలు పేలుస్తూ, స్వీట్లు పంచుతూ డీజే పాటలతో నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది

- టీపీపీసీప్రధాన కార్యదర్శి గౌస్ రబ్బాని



నవతెలంగాణ- మిడ్జిల్

తెలంగాణ రాష్ట్రంలో దొరల పరిపాలన పోయి, ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ రబ్బాని అన్నారు. మిడ్జిల్ జెడ్పిటిసిగా గెలుపొంది తెలంగాణ రాష్ట్రానికే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి తో కలిసి పటాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి ముఖ్యమంత్రి కావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మిడ్జిల్ మండలం రాష్ట్రస్థాయిలో మంచి పేరు వచ్చిందని మండల అభివృద్ధికి కాకుండా ఉమ్మడి జిల్లాకు ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన కార్యకర్తలు అందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుండెల్లో గుర్తించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు ఎండి గౌస్,నరసింహ ,రాజారెడ్డి, సర్పంచు జంగయ్య,డిప్యూటీ సర్పంచ్ మమతా జగదీశ్వర్,నాయకులు మల్లికార్జున్ రెడ్డి,రఘుపతి రెడ్డి, చెన్నయ్య శ్రీధర్, జహీర్,యూత్ కాంగ్రెస్ నాయకులుఅశోక్,ప్రేమ్‌రాజ్,శివ,బీరప్ప,బాలస్వామి, కుమార్,శేఖర్, జహంగీర్, కృష్ణ,రహీం,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తెచ్చుకొని ప్రభుత్వ వైద్య ఉపకేంద్రం

- ఆరోగ్య కేంద్రానికి సిబ్బంది రాకపోవడంతో అధికారులు ఆగ్రహం



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని చిన్నరేవెల్లి గ్రామంలో వైద్య ఉపకేంద్రంలో పనిచేసే సిబ్బంది 11 గంటల వరకు విధులకు హాజరు కాకపోవడంతో మండల శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నర్సరీలను. పాఠశాలలను .వైద్య కేంద్రాలను మండల స్పెషల్ ఆఫీసర్ బాబురావు. మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు పరిశీలించగా మండల పరిధిలోని గ్రామములో విధులకు హాజరు కాకపోవటంతో వారు జిల్లా డిఎంయుకు ఫిర్యాదు చేశారు. డాక్టర్ నర్సు ఏఎన్ఎం ల పేర్లు వాళ్ల ఫోన్ నెంబర్లు రాసి బయట అతికించాలని సూచించారు. అనంతరం పలు గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. ఈ సంవత్సరం జూన్ మాసంలో మొక్కలు అధికంగా నాటాలని మొక్కలు పెంచే వారికి సూచనలు సలహాలు ఇచ్చారు గ్రామాలన్నీ గ్రామ కార్యదర్శి ఆధీనంలో ఉంటాయని గ్రామ కార్యదర్శి ప్రతిరోజు గ్రామపంచాయతీకి వెళ్లి ప్రజలు ఇచ్చిన హామీలను పరిశీలించాలని సూచించారు.

అభిమన్యు రెడ్డిని కలిసిన కోర్ర తండ వాసులు



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కోర్ర తండా గ్రామపంచాయతీ వాసులు బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డిని తన నివాస గృహానికి వెళ్లి బొకేతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హన్యా నాయక్, వార్డ్ మెంబర్ చందర్, గ్రామ పెద్దలు ఇచ్యా నాయక్, కిషన్ నాయక్, తేజ్యా నాయక్, తావుర్య నాయక్ యువకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ నియోజక ప్రజలకు కృతజ్ఞతలు

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి

10 సంవత్సరాలు కేసీఆర్ పాలనకు చర్మ గీతం పాడినందుకు అదేవిధంగా అసెంబ్లీలో కొల్లాపూర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి కృష్ణారావుకు అత్యధిక మెజార్టీతో గెలిపించారు. మళ్లీ ఆయనకు మంత్రి పదవిని చేపట్టిన కొల్లాపూర్ నియోజక ప్రజలకు కృతజ్ఞతలు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి నియోజకవర్గ ప్రజలందరూ ఉత్సాహంగా భారీ సంఖ్యలో వచ్చి అభినందనలు తెలిపారు. తమను నమ్ముకున్న ప్రజలకు ఎలాంటి అన్యాయం చేయడానికి ఓటు వేసిన వేయని వారికి కూడా ప్రభుత్వ పథకాలను అందిస్తానని గతంలోనే చెప్పారని వాటిని తో తప్పకుండా చేస్తారని తెలిపారు,. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దండు నరసింహ, బాల నారాయణ, ఎంపిటిసి శశికళ శివకుమార్ ,వార్డు మెంబర్లు డబ్బా ఎల్లయ్య, రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి, ఫోటో స్టూడియో ఎల్లయ్య, బాల నారాయణ. వినాయక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ - పెబ్బేరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెబ్బేరు మండలం కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు.. గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తో పాటు పాత పల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేశారని రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం హైదారాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం మహోత్సవనికి బయల్దేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుద్దటి రాజమౌళి, గుండెమోని శ్రీశైలం, గుద్దటి బాలరాజు, సంగి ప్రహ్లాద్, సైదులు తరలి వెళ్లారు.



నవతెలంగాణ
వనపర్తి
2
శుక్రవారం | డిసెంబర్ 08, 2023 | www.navatelangana.com

గృహోప్రవేశ కార్యక్రమంలో ..
జిల్లా పరిషత్ చైర్‌పర్సన్

నవతెలంగాణ - ధరూర్

గద్వాల మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ నల్లన్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకురాలు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ హాజరయ్యారు.



రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు..
మాంటిస్సోరి విద్యార్థి ఎంపిక



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కే. జశ్విన్‌రెడ్డి అండర్-17 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శివనాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఇండోర్ సోమనాద్రి మైదానంలో నిర్వహిం చనున్న 67వ యస్జీఎఫ్ అండర్ - 17 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు కె.జశ్విన్ రెడ్డి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి, పాఠశాల డైరెక్టర్ కెయస్ వి. రవి ప్రకాశ్ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. ఎస్. వీ. రవి ప్రకాశ్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో మాన సిక వికాసానికి, క్రమశిక్షణకు, దోహద పడతాయని అన్నారు. విద్యార్థులలో క్రీడానైపుణ్యాలు పెంపొదిస్తున్న వ్యాయామ ఉపాధ్యా యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఉద్యోగం ఇవ్వడంపట్ల హర్షం : ఎన్పీఆర్డీ



నారాయణపేటటౌన్ : వికలాంగురాలికి మొదటి ఉద్యోగం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎన్పీఆర్డీ జిల్ల అధ్యక్షులు కాశప్ప అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఏ. రేవంత్ రెడ్డికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) నారాయణపేట జిల్లా అధ్యక్షులు, సభ్యులు అభిన ందనలు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రజలు, వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు పట్టించు కోలేదని ఆసరా పెన్షన్లు మాత్రమే ఇచ్చి విద్య, ఉపాధి వంటి మౌలిక అంశాలను వికలాంగులకు దూరం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల సంక్షేమం కోసం ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి క్యాడర్ ప్రకారం గుర్తించి భర్తీ చేయాలన్నారు. పెన్షన్ రు.6 వేలకు పెంచుతామనే హామీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని, వికలాంగులపై జరుగుతున్న అవమానాలు, అన్యాయాలు, వివక్షత అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేసే విధంగా కొత్తగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలలో భాగంగా మరుగుజ్జు వికలాంగురాలు అయిన రజినికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి ఉద్యోగం రజనీకి అందిస్తూ ముఖ్యమంత్రి సంతకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ రహదారి
-167పై వెలగని లైట్లు



మరికల్ : మరికల్ మండలకేంద్రంలో జాతీయ రహదారి-167 వెళుతున్నది. ఈ జాతీయ రహదారిపై మరికల్ పెట్రోల్ బంక్ నుంచి రాయచూర్ రోడ్డువాసవీ కన్యక పరమేశ్వరి ఆలయం వరకు వేసిన సెం ట్రల్ లైట్లు చాలా వరకు వెలగడం లేదు. దీంతో ఆ ప్రాంతం అంధకారంగా మారింది. దీంతో అటుగా వెళ్లే పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, జాతీయ రహ దారి శాఖ అధికారులు స్పందించి లైట్లు వెలగని కొత్త లైట్లు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

కార్యాలయాల్లో స్వీట్ల పంపిణీ

- సహోకారం అందిస్తామని అధికారుల వెల్లడి



మదనాపురం : మండలంలోని పలు కార్యాలయాల్లో కాంగ్రెస్ నాయకులు గురువారం నాడు స్వీట్లు పంచి పెట్టారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన సంధర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్,ఆయా శాఖల కార్యాలయాలలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా అదికారులు వివరణ ఇచ్చారు. మండలంలోని ప్రజలందరికి సమాన పాలన అందిస్తామని అందుకు నాయకులు సహకరించాలని వెల్లడించారు.కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహం లింకన్,ఎస్సై మురళి, అధికారులు,నాయకులు ఉన్నారు..

ఆటో , స్కూటీ కి నిప్పు

ఆత్మకూరు : అమరచింత మండలంలోని ధర్మపురం గ్రామంలో బుధవారం రాత్రి దాదాపు 12 గంటల ప్రాంతంలో ఆటోలు స్కూటీకి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు బాధితులు తెలిపారు . ఈ సందర్భంగా గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. బుధవారం రాత్రి దాదాపు 12 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు వరిగడ్డి తెచ్చి ఆటోలకు స్కూటీ ఆగిన ప్రదేశంలో వాటి లోని పెట్రోల్ తీసి నిప్పు అంటించారని తెలిపారు. గమనించిన సమీ పం లోని యువకులు నీటితో మంటలు ఆర్పినట్లు పేర్కొన్నారు. తామంత హైదరాబాదులో ఆటో నడు పుతూ జీవనం కొనసాగిస్తున్నామని , ఇటీవల కురుమూర్తి జాతరకు వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎవరో తెలిసిన వ్యక్తులే ఈ పనిచేసినట్లు వారు పేర్కొన్నారు.



ప్రజల మన్ననలు పొందేవిధంగా ..
విధులు నిర్వర్తించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్





ఊట్కూర్ : ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని నారాయ ణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన ఉట్కూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా ఆయన తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉంటే నేరుగా ఆఫీస్‌లో సంప్రదించవచ్చుని తెలిపారు. పోలీస స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో రోజువారీగా నమోదవుతున్న ఫిర్యాదులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. పోలీస్ శాఖ అత్యంత బాధ్యతాయుతమైన వ్యవస్థ అని ప్రతి ఒక్కరూ అంకితాభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలన్నారు. కోర్టులో నిందితులకు శిక్షలు పడేలా భౌతిక సాక్షంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. దొంగతనాల నిర్మూలనకు నిఘా ఏర్పాటు చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలన్నారు . ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని అన్నారు. సైబర్ నేరాలపై, 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు భద్రతా, భరోసా కల్పించే విధంగా పోలీస్ వ్యవస్థ ఉండాలన్నారు.ప్రజలు ఎటువంటి సమా చారమైనా డయల్ - 100 ద్వారా తెలుపాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 30న ఉన్నందున కక్షిదారుల సద్వినియోగం చేసుకునేలా ప్రజల అవగాహన కల్పించి సామరస్యంగా కేసులను పరిష్కరించుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డీఎస్పీ.కె సత్యనారాయణ, మక్తల్, సిఐ రామ్‌లాల్ , ఎస్ ఐ గోకరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరికల్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సంబురాలు



మరికల్ : మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడి యంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా మరికల్ పట్టణంలో ఇందిరా గాంధీ ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభి మానులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబు రాలు చేసుకున్నారు. మరికల్ మండల కేంద్రం నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్ల కృష్ణయ్య, వీరన్న, బొంత మొగిలి, కురువ రవి, రామ చంద్రి,జంగిడి ఆంజనేయులు, రవి, శ్రీనివాస్ ముదిరాజ్ రేవంత్ రెడ్డి ప్ర మాణ స్వీకారానికి హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జే. మల్లయ్య, సూర్య ప్రకాష్, ఆనంద్‌కుమార్, కే. ఆంజ నేయులు, శ్రీకాంత్ రెడ్డి, కేడీ.అర్. మండల నాయకులు పోలెమోని రామ కృష్ణ, వార్డ్ సభ్యులు కస్పె నాగరాజు, మల్లేష్, బాల్ రెడ్డి, ఉచోళ్ళ, రాములు, కస్పే విజయ్, మహ మూద్, టైసన్ రఘు, ఎస్ వెంకటేష్, అడిగోని శేఖర్, కాస్పె మహేశ్,చిన్న, ఏల్లప్ప, ఆంజనేయులు, పల్లెగడ్డ రాములు, ఆశప్ప, రాజశేఖర్, తిమ్మయ్య, ఎస్ కురుమన్న, ఎస్ రఘు, మైబు, రామలింగప్ప తదితరులు పాల్గొన్నారు.



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని గురువారం తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయడంతో ధరూరు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి కుమారుడు వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున తరలివచ్చి బైక్ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. ఎన్నడూ లేని విధంగా ధరూర్ మండలంలో, మండల కేంద్రంలో వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించి భారీ ఎత్తున జనాలను పోగుచేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి
- అమరచింత కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - ఆత్మకూరు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని అమర చింత కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రివర్గంలో వాకిటి శ్రీహరికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, కల్లుగీత కార్మిక శాఖ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఖాన్, అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్, కేశవ్ యాదవ్ తదితరులు ఉన్నారు

రేవంత్ రెడ్డి సీఎం కావడం హర్షణీయం

ఊట్కూర్ : నారాయణపేట జిల్లా కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల జిల్లా జల సాధన సమితి కో కన్వీనర్ హెచ్. నర్సింహా గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వీరి నేతృత్వం లో 2014 లో గవర్నర్ జారీ చేసిన జీవో 69 నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తవుతుందని ఆనంద వ్యక్తం చేశారు.నారాయణపేట జిల్లా రైతుల జీవితాలలో చీకటి రోజులు పోయి వెలుగులు వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే డా పర్ణికరెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కావడంతో జిల్లా రైతుల సాగునీటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సీఎం ప్రమాణ స్వీకారానికి ..
తరలిన కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెబ్బేరు మండలం కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు.. గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ తో పాటు పాత పల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలపై తొలి సంతకం చేశారని రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తుందని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు



సీఎం రేవంత్‌రెడ్డితో సమన్యాయ పాలన

- సంబురాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు
- మండల ప్రధాన కార్యదర్శి జగదీష్...



నవతెలంగాణ - మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో రెండో ముఖ్యమంత్రిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డితో ప్రజలందరికీ సమన్యాయ పాలన జరుగు తుందని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగదీష్ అ న్నారు. గురువారం మదనాపురం మండల కేంద్రం లో ఆ పార్టీ నాయకులతో కలిసి బాణ సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. పదేండ్ల పాలన లో కేసీఆర్ ప్రజలను నిండా ముంచెత్తారని,ఏ ఒక్కరికీ పథకాలు సమృద్ధిగా అందలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు తప్పా ఎవరూ లాబపడలేదని సూచి ంచారు. దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలు మార్పు ను కోరి జి. మధుసూదన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వెలువడే పథకాలను ప్రజలందరికి అందజేసి అండగా నిలుస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు చెట్ల సా యిలు, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, కోశాధికారి శేఖర్ రెడ్డి,నాయకులు వడ్డే శేఖర్, రాజు, వెంకటేష్, మన్యంకొండ,శేఖర్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో.. రైతులకు లాభదాయకం

- పంటల సాగుపై రైతులకు అవగాహన

పెబ్బేరు : సేంద్రియ వ్యవసాయ సాగు లావదాయకంగా ఉంటుందని పంటల సాగులో రైతులకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. గురువారం నాబార్డు వారి సహకారంతో రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా, పెబ్బేరు గ్రామం ప్రాకృతిక రైతు ప్రవీణ్ కుమార్ వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ సాగు, మిశ్రమాలు, కషాయాల తయారీ మరియు పంట ఉత్పత్తులకు విలువ జోడింపుపై జరిగిన అవగాహన సదస్సులో రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు మదనాపురం కె.వి.కె. శాస్త్రవేత్త సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి చంద్ర మౌళి, ఉద్యానవన అధికారి కృష్ణ , సేంద్రియ రైతులు ప్రవీణ్ కు మార్, డి.నారాయణ, రమణారెడ్డి, ఎస్.ఎల్లారెడ్డిలతో పాటు రైతునేస్తం ఫౌండేషన్ మేనేజరు ప్రసాదు పాల్గొన్నారు. మామిడి, వరి పంట దిగు బడులకు విలువ జోడింపునకు సంబంధించి తాను పాటించే పద్ధతుల్కెన వడ్లను బియ్యం చేయడం, అమ్మకం చేయలేని, రాలి పడిపోయిన మామిడి కాయలతో మామిడి తాండ్ర , ఆంచూర్ తయారు చేసి మార్కెట్ చేసుకుని అధిక ఆదాయాన్ని పొందడానికి తాను పాటించే పద్ధతులను ప్రవీణ్ కుమార్ విపులంగా వివరించారు. సేంద్రియ సాగులో ఉపయోగించే వివిధ రకాల కషాయాలు మరియు ద్రావణాల గురించి మరియు తాము పాటించే సేంద్రియ పద్ధతులు మరియు తమ ఉత్పత్తుల అమ్మకంనకు సంబంధించిన సమాచారాన్ని సేంద్రియ రైతు రమణారెడ్డి విపులంగా వివరించారు. సేంద్రియ పద్ధతిలో కంది పంట సాగు, కందిలో వివిధ అంతర పంటల సాగు వివరాలు మరియు కంది విత్తనాల అమ్మకం మరియు తాను పాటించే పద్ధతులను సేంద్రియ రైతు డి.నారాయణ వివరించారు. బహుళ అంచెల సాగుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేంద్రీయ రైతు ఎస్.ఎల్లారెడ్డి వివరించారు. తదనంతరము ప్రవీణ్ కుమార్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాజరైన రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు..



నవతెలంగాణ

నాగర్‌కర్నూల్

శుక్రవారం డిసెంబర్ 08, 2023 www.navatelangana.com

కొత్త ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యమివ్వాలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారంచేసిన ఎ.రేవంత్ రెడ్డికి వారి మంత్రి వర్గానికి టీఎస్ యూటీఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలిపామని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ విద్యారంగంలో నెలకొన్న తీవ్ర సంక్షోభాన్ని నివారించాలని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వీలైనంత త్వరగా అమలు చేస్తారని ఆకాంక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్రకమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలుఎం.రమాదేవి, కోశాధికారి జె.బాల్ రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు మరియు జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

సీపీఐ ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కోనమోని సాంబశివరావు ఎమ్మెల్యేగా ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని మఖ్దూన్ భవన్ లో కలసి విప్లవ శుభాభినందనలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం బాల్ నరసింహ, ఎస్ఎండి ఫయాజ్, ఏఐసీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శంకర్, కే కేశవులు గౌడ్, బి వెంకటయ్య ఉన్నారు.

మృతునికుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లి మండలపరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ బాబపీర్ తండ్రి మహ్మద్ చోటీ మియా అనారోగ్య కారణంతో బాధపడుతూమరణించారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు మృతి చెందిన మహ్మద్ చోటీ మియా కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తు,వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయ వలసిందిగా సర్పంచ్ నాగమ్మ కురుమయ్యకు తెలుపగా ఆయన ఆదేశాల మేరకు గురువారం సర్పంచ్ నాగమ్మ కురుమయ్య కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటికి వెళ్ళి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి రేవేల రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల నాగమ్మ కురుమయ్య ,గ్రామ ఎంపీటీసీ తరఫు ఖాజ గ,వార్డ్ మెంబర్ శాగాది రమేష్ , మొల్లకుంట గోపి శాగాది శ్రీను, బత్తుల మహేష్ , మంద్ర సహదేవుడు శాగాది మల్లేష్ , సల్వాది సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

తగినంతగా ఎరువుల అమ్మకాలు చేయాల్సిందే

- వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు



నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ డివిజన్లోని నాగర్ కర్నూల్ పరిధిలోని తాడూర్, తెలకపల్లి బిజినపల్లి తిమ్మాజీపేట మండలాల యొక్క ఫర్టిలైజర్ డీలర్లకు ఫర్టిలైజర్ అమ్మకాలకు సంబంధించిన సూచనలు వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు మండల వ్యవసాయ అధికారులు నర్సింహా రమేష్ , కమల్ కుమార్, సందీప్ నీరి సమక్షంలో తెలియజేసిపారు.ముఖ్యంగా ఎరువుల అమ్మకాలు చేపట్టేటువంటి డీలర్లు ముందుగా రైతు యొక్క ఆధార్ కార్డు తప్పనిసరిగా సరిచూసుకొని ఇవ్వాల్సిందిగా ఆదేశిందగా వారి యొక్క పంట విస్తీర్ణానికి తగినంతగా ఎరువుల అమ్మకాలు చేయాల్సిందిగా తెలిపారు. ఆదేవిధంగా పాస్ మిషన్ మరియు పాస్ స్టాక్ రిజిస్టర్ నందు నిల్వల యొక్క వివరాలు సరిచూసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఎవరైనా డీలర్లు రైతుల యొక్క విస్తీర్ణానికి మించి ఎరువుల మోతాదులు అమ్మినట్లయితే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

కొత్త ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యమివ్వాలి!

నవ తెలంగాణ -కందనూలు

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేడు ప్రమాణ స్వీకారంచేసిన ఎ.రేవంత్ రెడ్డికి వారి మంత్రి వర్గానికి టీఎస్ యుటీఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ ప్రకటన విడుదల చేశారు. కొత్త ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ విద్యారంగంలో నెలకొన్న తీవ్ర సంక్షోభాన్ని నివారించాలని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వీలైనంత త్వరగా అమలు చేస్తారని ఆకాంక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్రకమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, కోశాధికారి జె.బాల్ రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు మరియు జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎంగా రేవంత్, మంత్రిగా జూపల్లి ప్రమాణ స్వీకారాలపై మొక్కులు తీర్చుకున్న వీరాభిమాని

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా జూపల్లి కృష్ణారావు పదవి ప్రమాణ స్వీకారం చేయడంతో కొల్లాపూర్ పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డుకు చెందిన చేపల శేఖర్ పట్టణంలోని బండయ్యగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి,శివాలయంలో 101 టెంకాయలు కొట్టి తన మొక్కులను గురువారం తీర్చుకున్నారు. గత ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు రాష్ట్ర మంత్రి కావాలని బండయ్య గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి , పరమశివునికి మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టైలర్ సింగోటం సురేష్, హెూటల్ నాగరాజు, సాయికుమార్, చాపల వెంకు స్వామి తదితరులు పాల్గొన్నారు.



నాసిరకంగా సీసీరోడ్ల పనులు

- నాణ్యత నేటికీ పరిశీలించరా?
- బ్లాక్ కవర్ పరచకుండానే..
- నీళ్లు పట్టడం మరిచారు
- అంతకంటే బాగా ఎవరూ చేయరు సబ్ కాంట్రాక్టర్..

నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రంలోని 10, 11 వార్డులలో సుమారు 180 మీటర్ల మేర సిసి రోడ్డును ఈనెల ఐదున ప్రారంభించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈ మధ్యనే వస్తుందని హడావిడి చేస్తూ నోటిఫికేషన్ వెలువడితే పనులు చేయలేమంటూ అప్పటికప్పుడు రోడ్డుపై కంప చెట్లను తొలగించి జెసిబి తో మట్టి తీయించి పనులు ప్రారంభించారు. భూమి గట్టి పడక ముందే రోలర్ తో తొక్కించక ముందే సీసీ రోడ్డు వేస్తే గుంతల మయంగా మారుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేసినప్పటికీ కాంట్రాక్టర్లు అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. సీసీ రోడ్డుకు ముందు బ్లాక్ కవర్ పరచవలసి ఉండగా ఆ సైడు ఈ సైడు మధ్యలో భాగంగా కవర్ పరచకుండా సిసి రోడ్డు వేస్తుండడంతో బ్లాక్ కవర్ ఆయినా పరచండి అని గ్రామస్తులు చెప్పినప్పటికీ ఏమీ కాదంటూ సర్ది చెప్పుకున్నారు. ఇలా చేయడంతో కొంతకాలానికి సిసి రోడ్డు గుంతలుగా మారుతుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు వేసినప్పటికీ రోజులు గడుస్తున్న క్యూరింగ్ అయ్యేందుకు ఎవరు నీళ్ళు పోయా లేదని ఎవరి ఇంటి ముందర వారు నీళ్ళు పట్టుకుంటున్నామని తెలిపారు. ఈ విషయమై ఓ సబ్ కాంట్రాక్టర్ వివరణ కోరగా సీసీ రోడ్డు అన్నాక సిమెంటు, ఇసుక, కంకర, కలిపి వేస్తారని.. కాకపోతే మేము సిమెంటు కొంచెం తక్కువ వేసి కంకర ఎక్కువేశామని ఇసుక ఎక్కువ వేశామని , కొందరు ఆరోపిస్తున్నప్పటికీ మాకంటే బాగా ఎవరు వేయరని, అంతకంటే ఘోరంగా వేసిన వారు ఉన్నారని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. నాసిరకం రోడ్లపై సంబంధిత అధికారులు పూర్తిగా విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరినప్పటికీ నేటికీ ఎలాంటి స్పందన లేదని కాలనీల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.







వర్షాలకు ముసురులకు గత 9 ఏళ్లుగా మండల కేంద్రంలో అంతర్గత దారులు అధ్వానంగా మారి రాకపోకలకు ఎంతో ఇబ్బందులు పడుతున్నామని.. ఆయా వార్డుల ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులకు మొరపెట్టు కుంటున్నప్పటికీ ఏనాడు ఎవరు పట్టించుకోలేదు. ఎంతో కాలంగా ఆడిగీ వేసారి ఊరుకున్నామని ఎవరికి తెలియకుండానే మా కాలనీలో సీసీ రోడ్డు ప్రారంభించారని ఎలాగైతే నేమి రోడ్డు బాగైతే సరి అనుకున్నాము. కానీ అధికారులు కాంట్రాక్టర్లు నాసిరకంగా పనులు జరుగుతున్న పట్టించుకోలేదని మండల కేంద్రంలోని వార్డుల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు'.



అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే పార్టీ ఫిరాయింపులు ?

- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అక్రమాస్తులు, అక్రమ దందాలను కాపాడు కునేందుకే బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి జంప్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు బాహటంగానే ఆసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధ వారం బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ భర్త అయిన విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన విషయం అచ్చంపేట పట్టణంలో తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇప్పుడు అదే బాటలో మరో మాజీ కౌన్సిలర్,ఆర్ఎంపీ చిన్నపిల్లల వైద్యుడు విష్ణుమూర్తి కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అవుతున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇతను తన పదవీ కాలంలో కౌన్సిలర్‌గా తన పదవిని అడ్డం పెట్టుకొని మరియు అధికార పార్టీ అండదండలతో లింగాల రోడ్డు సమీపంలోని వీధిలో గల 26 ఫీట్ల రోడ్డులో 10 ఫీట్లు కబ్జా చేసుకుని నామమాత్రపు అను మతులు తీసుకొని నాలుగు అంతస్తుల భవన నిర్మా ణం చేపట్టారని గతంలోనే ఆరోపణలు వెలువడగా అనేక దినపత్రికలలో కథనాలు రావడం సంచలనం అయింది. అట్టి భవన నిర్మాణం పై కోర్టులో కేసు నడుస్తున్న విషయం అచ్చంపేట ప్రజలందరికీ తెలిసిన విషయమే. దాదాపు పది సంవత్సరాల పాటు బిఆర్ఎస్ పార్టీలో పదవులలో ఉంటూ అక్రమ ఆస్తులు పోగు చేసుకున్నారని ఆరోపణలు వీరిపై ఉన్నవి. ఇలాంటి అక్రమార్కులు పార్టీలో చేరినట్లయితే కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని వీరిని పార్టీలోకి చేర్చుకోకుండా అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు.



బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ - బిజినేపల్లి

మండలంలోని పాలెంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్లో పీఎంజేజేబీవై చేసిన చిన్నపాగా వెంకటయ్య ఆకాల మృతి చెందడంతో వచ్చిన రూ.2 లక్షల బీమా చెక్కును గురువారం మృతుడి ఆన్న చిన్నపాగ చెన్నయ్యకు అందజేసినట్లు బ్రాంచ్ మేనేజర్ సాయికిరణ్ తెలిపారు. యూబీఐ బ్యాంక్లో ఖాతాదారులైన ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) పథకం కింద బీమా చేసుకుంటే అనుకోకుండా ఏమైనా జరిగితే కుటుంబానికి బీమా అండగా ఉంటుందన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేసిన బ్యాంక్ సిబ్బంది వెంకటేష్ నాయక్, శ్రావంతి, శిరీష, జాహ్నవి తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయికి ఖో ఖో పోటీలకు గీతాంజలి హై



స్కూల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ - కందనూలు

నవంబర్ నెల 27న జరిగిన ఉమ్మడి మహబూబ్నగర్ జో ఖో ఖో సెలక్షన్స్ లో గీతాంజలి విద్యార్థులు ఎం హరిప్రియ,కార్తీక్ తొమ్మిదవ తరగతి,కె.జస్మిత అక్షర 8వ తరగతి అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనారు.ఎంపికైన విద్యార్థులు ఈనెల ఈనెల 8,9,10 తేదీలలో నిజామాబాద్ జిల్లాలో జరిగే జూనియర్ 43వ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పిఈటి కృష్ణ తెలియజేశారు ఈ ఎంపిక అయినా విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ రాయ్ జోసెఫ్ అభినందించారు

హాజరు విధానాన్ని పక్కాగా అమలు చేయాలి

- డీఈఓ గోవిందరాజులు



నవ తెలంగాణ- కందనూలు

పాఠ్యపుస్తకానికి, వర్క్ బుక్కు, పీరియడ్ ప్లాన్ కు అనుసంధానంగా బోధనా ప్రక్రియలు కొనసాగించాలిఉపాధ్యాయులందరు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా డీఈవో డాక్టర్ గోవిందరాజులు అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ లో జరిగిన ప్రాథమిక పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆయన పర్యవేక్షించారు.శుక్రవారం నుంచి ప్రారంభమైన సమావేశాలు మంగళవారం వరకు జరుగుతాయని తెలిపారు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన బోధనా పద్ధతులను, బోధనోపకరణాలను తయారు చేసుకుని ప్రదర్శనగా ఉంచాలన్నారు. పాఠ్యపుస్తకానికి, వర్క్ బుక్,కు పీరియడ్ ప్లాన్ కు తరగతి గదిలో ఉపాధ్యాయులు తమ బోధనా విధానాలను కొనసాగించాలన్నారు. నూతన బోధనా పద్ధతులను మెరుగుపరచుకోవడానికి సమావేశాలు ఉపయోగపడుతాయన్నారు. ఉపాధ్యాయులకు సమయపాలన ఎంతో ముఖ్యమన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కార్యోన్ముఖులు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా బాధ్యతగా, అంకిత భావంతో పనిచేయాలని, విద్యార్థులు పాఠ్యాంశాలు ప్రణాళిక బద్ధంగా బోధించాలని, అందుకు అవసరమైన టీఎల్ఎం, లెసెన్‌ప్లాన్ లు, వార్షిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రతి తరగతి గదిలో సమర్థవంతంగా అమలుపరచాలన్నారు.ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల మానవ వారిగా నిర్వహించే పరీక్షల ఆధారంగా వచ్చే మార్కుల జాబితాను జిల్లా విద్యాశాఖకు పంపించాలన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ముఖ కవళికల వ్యవస్థ ద్వారా హాజరు విధానాన్ని అమలు చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాల అయినప్పటికీ కూడా, సిఆర్పి ల ద్వారా తప్పనిసరిగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా ప్రతిరోజు హాజరు విధానాన్ని పక్కాగా అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా రోజువారి విద్యార్థుల హాజరు వివరాలను ఆన్లైన్ చేయాలన్నారు.పాఠశాలలకు గ్రాంట్లు,రావాల్సిన విద్యార్థుల సంఖ్య గురించి తల్లిదండ్రులతో మాట్లాడి ఉపాధ్యాయులు ఉండాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి,మండల విద్యాధికారి వాసు నాయక్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమీల, స్పాంగ్ టీచర్ వెంకటేశ్వర్ శెట్టి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుని ప్రాణాలు కాపాడిన వైద్యురాలు

- అచ్చంపేట నుండి తెల్కపల్లి వెళుతున్న ఆర్టీసీ బస్సులో...
- ఆర్టీసీ బస్సు కండక్టర్, డ్రైవర్ తోట
- ప్రయాణికుల సహకారం



నవతెలంగాణ - ఉప్పునుంతల

అచ్చంపేట నుండి తెల్కపల్లి వెళుతున్న ఆర్టీసీ బస్సులో గురువారం ఒక ప్రయాణికునికి హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. బస్సులోనిప్రయాణికులు అతని కాపాడటానికి ప్రయత్నిస్తున్న సమయంలో మహదేవపూర్ గేట్ దగ్గర అనుకోకుండా డాక్టర్ నందిని పిహెచ్సి ఉప్పునుంతల డాక్టర్ బస్సు ఎక్కారు. వారు ఆ ప్రయాణికున్ని సిపిఆర్ చేస్తూ అంబులెన్స్ అలర్ట్ చేయగా ఆర్టీసీ బస్సు కండక్టర్ మరియు డ్రైవర్ తోటి ప్రయాణికులు సహకారంతో అతను బతికి బయటపడ్డాడు, నిజంగా నందిని గారికి ఒక వైద్యురాలిగా ఒక ప్రాణాన్ని కాపాడినందుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ ఫాం హౌస్‌కు జనం తాకిడి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎర్రవెల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫాంహౌస్‌కు గురువారం కూడా జనం భారీ సంఖ్యలో వచ్చారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు, మేధావులు, కళాకారులు, మహిళలు, యువకులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు. వారందరితో కేసీఆర్ ఓపిగ్గా మాట్లాడారు. పేరు పేరున పలకరించారు. కొందరు అభిమానులు ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగారు. ఒక అబిమాని తిరుమల తిరుపతి దేవస్థానం చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు.

జోడేఘాట్ అభివృద్ధిపై సీఎం దృష్టి

- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతిపై నివేదిక కోరిన రేవంత్
- హుటాహుటిన జోడేఘాట్‌ను సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-కెరమెరి

నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివాసుల పోరుగడ్డ జోడేఘాట్ స్థితిగతులపై, గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతిపై తక్షణమే నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను కోరారు. సీఎస్ ఆదేశాల మేరకు హుటాహుటిన ఆసిఫాబాద్-కుమురంభీం కలెక్టర్ బోర్కుడె హేమంత్ సహదేవ్‌రావు గురువారం జోడేఘాట్‌ను సందర్శించారు. ముందుగా ఆదివాసుల ఆరాధ్య దైవం కుమురం భీం నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పురోగతిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వం 2021లో జోడేఘాట్ గ్రామానికి 32 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసింది. ప్రతి గృహానికి రూ.5లక్షలు కేటాయించగా వీటిలో ఐదు ఇండ్లు మాత్రమే పూర్తయినట్టు గుర్తించారు. 15 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు, మరో 5 బేస్‌మెంట్ లెవెల్ వరకు పనులు జరగ్గా, మిగతావి ప్రారంభానికి నోచుకోలేదు. ఇప్పటి వరకు కేవలం రూ.62లక్షల బిల్లులు మంజూరు కాగా, పనులు పూర్తయిన వాటికి మరో కోటి రూపాయలు మంజూరు కావాల్సి ఉంది. 15 ఇండ్లు రూఫ్ లెవల్ వరకు పూర్తయినా వాటి బిల్లులు రాలేదని కలెక్టర్ గుర్తించారు. సీఎస్ ఆదేశాల మేరకు జోడేఘాట్ సమస్యలను, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పురోగతి వివరాల సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్టు గ్రామస్తులతో తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో మహేందర్, తహసీల్దార్ జమీర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, గ్రామస్తులు పెందూర్ రాజేశ్వర్ ఉన్నారు.

ఏపీలో 897 గ్రూప్-2 పోస్టులకు నోటిఫికేషన్

- 21 నుంచి దరఖాస్తు

అమరావతి: రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపిపిఎస్‌సి) నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 897 పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్‌ను, సిలబస్‌ను ఏపిపిఎస్‌సి కార్యదర్శి జె ప్రదీప్‌కుమార్ కమిషన్ వెబ్‌సైట్‌లో గురువారం పొందుపరిచారు. వీటిల్లో 331 ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి. ఈ నెల 21 నుంచి జనవరి 10 అర్ధరాత్రి వరకు www.psc.ap.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కార్యదర్శి తెలిపారు. ప్రాథమిక పరీక్ష ఫిబ్రవరి 25న నిర్వహిస్తామని వెల్లడించారు. జీఓ 5 ఆధారంగా ప్రాథమిక పరీక్ష (స్క్రీనింగ్ టెస్ట్) నుంచి ప్రధాన పరీక్షకు అభ్యర్థులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన పరీక్ష నిర్వహణ తేదీలను తరువాత ప్రకటిస్తామన్నారు.

జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీ సబ్జెక్టులో 150 మార్కులకు ప్రాథమిక పరీక్ష ఆఫ్‌లైన్‌లో ఉంటుంది. ఆబ్జెక్టివ్ విధానంలో ఓఎంఆర్ విధానంలో 150 నిమిషాలపాటు ఈ పరీక్ష జరుగనుంది. ప్రతి తప్పుడు సమాధానానికి 1/3 వంతు నెగిటివ్ మార్కు ఉంటుంది. ప్రధాన పరీక్ష ఆబ్జెక్టివ్‌తో పాటు ప్రశ్నలకు సమాధానాలు రాసే విధానం కూడా ఉంటుంది. దీనిని ఓఎంఆర్ విధానంలో నిర్వహించాలా? కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించాలా? అనేది కమిషన్ నిర్ణయిస్తుంది. పేపర్-1లో ఆంధ్రప్రదేశ్ సామాజిక చరిత్ర, భారత రాజ్యాంగం జనరల్ వ్యూ రెండు కలిపి 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. దేశ, రాష్ట్ర ఎకనామీ సబ్జెక్టుతోపాటు సైన్స్ అండ్ టెక్నాలజీ సబ్జెక్టు కలిపి 150 మార్కులకు పేపర్-2 పరీక్ష జరగనుంది. ఈ పరీక్షల్లోనూ నెగిటివ్ మార్కులు ఉంటాయి. కటాఫ్ వివరాలను కమిషన్ వెల్లడించలేదు.

ఆరిఫ్ ఖాన్ బాటలోనే... పంజాబ్ గవర్నర్

చంఢీగఢ్ : కేరళ గవర్నర్ అరీఫ్ ఖాన్ వ్యవహరించినట్లుగానే పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ కూడా వ్యవహరించారు. బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. పంజాబ్ అసెంబ్లీ ఆమోదించిన మూడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలన కోసం పంపినట్లు గవర్నర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా నిలిపివేయడం సరికాదని ఇటీవల సుప్రీంకోర్టు నిలదీయడంతో.. కేరళ గవర్నర్ ఏడు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన సంగతి తెలిసిందే.

డెట్టాల్ హైజీన్ ఒలంపియాడ్ రెండవ ఎడిషన్..



నవతెలంగాణ : రెకిట్, ప్రపంచంలో ప్రముఖ వినియోగదారు ఆరోగ్యం మరియు హైజీన్ కంపెనీ, రెకిట్ ఫ్లాగ్ షిప్ కాంపైన్ డెట్టాల్ బనేగా స్వస్త్ ఇండియా ద్వారా భారతదేశంలో అతి పెద్ద హైజీన్ ఒలంపియాడ్ యొక్క రెండవ ఎడిషన్ డెట్టాల్ హైజీన్ ఒలంపియాడ్ విజేతలను ప్రకటించింది. బాల్యంలో అనారోగ్యాన్ని నివారించడంలో పరిశుభ్రత వహించే బాధ్యత గురించి చైతన్యం పెంచే లక్ష్యంతో ఒలంపియాడ్ నిర్వహించబడింది. ముంబయిలో జరిగిన డెట్టాల్ బనేగా స్వస్త్ ఇండియా సీజన్ 10లో తమ టీచర్స్ సహా 15 మంది ఒలంపియాడ్ విజేతలకు సన్మానం జరిగింది. డెట్టాల్ హైజీన్ ఒలంపియాడ్ 2.0 దేశంలోని 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 30 మిలియన్ కు పైగా పిల్లలను విజయవంతంగా చేరుకుంది, చేతులు కడుక్కునే పరిశుభ్రతలో అవసరమైన విజ్ఞానం మరియు ఉత్తమమైన పద్ధతులతో దేశంలో అత్యంత సుదూర ప్రాంతాల్లో పిల్లలకు సాధికారత కల్పించింది. 2500 గురుకులాలు మరియు ఇతర ఆధ్యాత్మిక విద్యా పాఠశాలల్లో కూడా విద్యార్థులు పాల్గొన్నారు

ఎంపీడీవో కార్యాలయంలో అగ్నిప్రమాదం

- కీలక ఫైళ్లు దగ్ధం
- ప్రమాదమా.. ప్రణాళికనా..?
- ప్రమాదంపై అనుమానాలు





నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కార్యాలయంలో గురువారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కార్యాలయానికి సంబంధించిన కీలక ఫైళ్లు దగ్ధమైనట్టు ప్రత్యేక అధికారి నాగలక్ష్మి తెలియజేశారు. మూడు రోజులుగా తుఫాన్ ప్రభావంతో వర్షానికి తోడు పట్టణ వ్యాప్తంగా ముసురు నెలకొన్న నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయం జరిగిన అగ్నిప్రమాదంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. పట్టణానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాలకమండలి లేకపోవటంతో ప్రభుత్వ కార్యకలాపాలను, అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రత్యేక అధికారిని నియమించి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నుంచి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే మార్పు చెందిన కొద్ది రోజుల్లోనే మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగి కీలక ఫైల్స్ దగ్ధమవడంతో సిబ్బంది తీరుపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల్లో అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు జరిగిన అగ్నిప్రమాదంతో వాటికి మరింత బలం చేకూరింది. గతంలో బీసీ రుణాలతో పాటు ఆసరా పింఛన్లు, ఈజీఎస్ పనులలో కార్యాలయ సిబ్బంది చేతివాటం ప్రదర్శించారన్న విమర్శలు రావడంతో పాటు వరదల సమయంలో విపత్తు నిధుల ఖర్చుల వ్యవహారంలోనూ అనేకారోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం కాకతాయకంగా జరిగిందా కావాలనే చేశారా అన్నదానిపై విచారణ చేయబడితే తప్పా, పూర్తి నిజనిజాలు బయటకు రావు. అగ్ని ప్రమాద ఘటన తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి ప్రమాద తీరుని పరిశీలించి ప్రత్యేక అధికారి నాగలక్ష్మితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదంపై పట్టణ సీఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనేక అవినీతి ఆరోపణలకు కేంద్ర బిందువైన మండల ప్రజా పరిషత్ కార్యాలయ అగ్ని ప్రమాదంపై పోలీసు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు ప్రజలకు తెలియజేయాలని వివిధ రాజకీయ పార్టీల పెద్దలు కోరుతున్నారు.

మానవతా సంక్షోభాన్ని ఆపండి

- భద్రతా మండలిని కోరిన గుటెరస్
- యుఎన్ చార్టర్‌లనో ఆర్టికల్ 99ని ప్రయోగించిన ఐరాస చీఫ్



న్యూయార్క్: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తన పదవీకాలంలో మొదటిసారిగా యుఎన్ చార్టర్‌లోని ఆర్టికల్ 99ని ప్రయోగించారు. గాజాలో మానవతా సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చకముందే దీనిని ఆపాలని భద్రతామండలిని ఆయన కోరారు. ఐరాస, ఇతర సహాయక బందాలు మానవతా సంక్షోభం తీవ్రత గురించి ఇప్పటికే హెచ్చరించాయి, నిజానికి పౌరులకు సురక్షితమైన ప్రదేశాలు లేవు , వైద్య సదుపాయాలు లేవు. ఆహార కొరత వెంటాడుతోంది. ఈ స్థితిలో గుటెరస్ ఆర్టికల్ 99ని ప్రయోగించారు. "అంతర్జాతీయ శాంతి నిర్వహణకు ముప్పు కలిగించే ఏ అంశాన్నైనా భద్రతా మండలి దష్టికి తీసుకురావడానికి ఈ ఆర్టికల్ వీలు కల్పిస్తుంది. గాజాలో పరిస్థితిని ఐరాస దష్టికి తీసుకురావడానికి గుటెరస్ భద్రతా మండలి అధ్యక్షుడు జోస్ జేవియర్ డి లా గాస్కా లోపెజ్ డొమింగ్యూజ్‌కు ఒక లేఖను పంపారు. వైమానిక దాడుల నుండి గాజాలో పౌరులకు ఎలాంటి రక్షణ లేదని, 19 లక్షల మందికి పైగా ప్రజలు ఇళ్ల వీడి వలసబాట పట్టారని, గాజాలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ కుప్పకూలిపోతోందని ఆయన తెలిపారు . ఇజ్రాయెల్ రక్షణ దళాల నిరంతర బాంబు దాడులతో గాజా అతలాకుతలమవుతోంది. ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంటువ్యాధి వ్యాధులు ప్రబలే అవకాశముంది. పరిస్థితి మరింత దిగజారకుండా చూడాలని అంతర్జాతీయ సమాజానికి గుటెరస్ అత్యవసర విజ్ఞప్తి చేశారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో, ఇజ్రాయెల్ ఆక్రమణ దళాలు రాత్రిపూట దాడులు ఉధృతం చేస్తూ, పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున జెనిన్, నాబ్లస్ నగరాల వెలుపల పెద్దయెత్తున దాడులకు దిగింది. రెండు మాసాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ దాడుల్లో ఇంతవరకు మొత్తం 17,177 మంది పాలస్తీనీయులు చనిపోయారు.గడచిన 24 గంటల్లో ఈ దాడుల్లో 350 మంది చనిపోయారు.

మాస్కో చేరుకున్న ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ



మాస్కో: ద్వైపాక్షిక సంబంధాలు, ఇతర అంశాలపై చర్చించేందుకు ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ, ఆయన నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గురువారం మాస్కోకు చేరుకుంది. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిస్థితితో బాటు అనేక కీలక అంశాలపై రైసీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చించనున్నారని రష్యన్ అధ్యక్ష భవనం (క్రెమ్లిన్) తెలిపింది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ, చర్చలు ముగిసిన తర్వాత ఇద్దరు అధ్యక్షులు మీడియాకు ఎలాంటి ప్రకటన చేసే యోచనేదీ లేదని చెప్పారు. ఇరుపక్షాలు ద్వైపాక్షిక సహకారంతో పాటు రవాణా, ఇంధనం, రష్యా - ఇరాన్ మధ్య వాణిజ్య ఆర్థిక రంగాలలో ఉమ్మడి ప్రాజెక్టులపై ఉభయులు చర్చిస్తారని పెస్కోవ్ తెలిపారు. పశ్చిమాసియాలో పరిస్థితి, ముఖ్యంగా ఇజ్రాయెల్- పాలస్తీనా మధ్య కొనసాగుతున్న వివాదం గాజాలో మానవ హక్కుల ఉల్లంఘన వంటి అంశాలపై ఇద్దరు నాయకులు చర్చించడానికి సిద్ధంగా ఉన్నారని ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ పేర్కొంది పుతిన్ .సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నాయకులతో చర్చలు జరిపిన తర్వాత ఇప్పుడు రైసీతో సమావేశం అవుతున్నారు. పశ్చిమాసియాపై అమెరికన్ సామ్రాజ్యవాదం ఆధిపత్యాన్ని రష్యా, చైనా సవాల్ చేస్తున్న నేపథ్యంలో ఇరాన్ నేత మాస్కో పర్యటనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.



సమ్మెతో నిర్మానుష్యంగా మారిన జర్మనీలో ఒక రైల్వే స్టేషన్

జర్మనీలో స్థంభించిన రైల్వే సర్వీసులు

జర్మనీలో లోకోమోటివ్ డైవర్స్ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన 24 గంటల సమ్మెతో రైళ్లు స్థంభించాయి. గురువారం 80 శాతం రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పని భారం తగ్గించాలని, నెలకు కనీసం 555 యూరోల జీతం పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

బెంగళూరులో వాటర్స్ కార్పొరేషన్ కొత్త సెంటర్ ఏర్పాటు

బెంగళూరు : సాఫ్ట్‌వేర్, అనలిటికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్లోబల్ కంపెనీ వాటర్స్ కార్పొరేషన్ బెంగళూరులో కొత్త కేంద్రాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇక్కడ దాదాపు రూ.130 కోట్లు (16 మిలియన్ డాలర్ల) పెట్టుబడితో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటు చేశామని ఆ సంస్థ ప్రెసిడెంట్, సిఇఒ ఉదిత్ బత్ర వెల్లడించారు. వినూత్న కల్పనలు, గ్లోబల్ కస్టమర్ సక్సెస్‌లో భారత్ వేగంగా పెరుగుతుందన్నారు. కొత్త సెంటర్ ద్వారా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, డిజిటైజేషన్, ఆపరేషనల్ ఎక్సలన్సీ, ఉత్పత్తి, టెక్నాలజీలో రాణించడానికి నూతన పెట్టుబడులు దోహదం చేయనున్నాయన్నారు. కొత్త సెంటర్ ద్వారా కొత్తగా 300 ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.

తుఫాన్ ప్రాంతాల్లో టికెఎం ప్రత్యేక సర్వీసులు



న్యూఢిల్లీ: తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తమ వినియోగదారులకు ప్రత్యేక కస్టమర్ సేవల మద్దతును అందిస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) తెలిపింది. ఆంధ్రప్రదేశ్, చెన్నయ్‌లోని ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించినట్లు పేర్కొంది. అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి హెల్ప్‌లైన్ డెస్క్‌ను ఏర్పాటు చేయడంతో పాటుగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

వాహనాల వారంటీ గడువు పెంపు : టాటా మోటార్స్

మిగ్జామ్ తుఫాన్‌తో ప్రభావితమైన ప్రాంతాల్లోని తమ వినియోగదారుల వాహనాలకు మద్దతును అందించనున్నట్లు టాటా మోటార్స్ తెలిపింది. తమ వాహనాలపై డిసెంబర్ 1 నుంచి 15వ తేదిలోపు ముగియనున్న వారంటీని ఈ నెల 31 వరకు పొడగిస్తున్నట్లు పేర్కొంది. అదే విధంగా అన్ని సమయాల్లో రోడ్‌సైట్ ఎమర్జెన్సీ సర్వీసులను అందించడానికి హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించింది.



పెరిగిన ప్లేట్ భోజనం ఖరీదు

- పండుగ వేళ కూరగాయలు ప్రియం

న్యూఢిల్లీ : పండుగ సీజన్‌లో కూరగాయల ధరలు పెరగడంతో నవంబర్‌లో ప్లేట్ భోజనం వ్యయం పెరిగిందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ పేర్కొంది. ఖరీఫ్ సీజన్‌లో అస్థిర వర్షపాత పరిస్థితుల మధ్య తక్కువ ఉత్పత్తి కారణంగా ఇంట్లో వండిన శాఖాహారం, మాంసాహార థాలీ (ప్లేట్)ల ధర భారీగా పెరిగిందని తెలిపింది. సెప్టెంబర్ ధరలతో పోల్చితే గడిచిన నవంబర్‌లో శాఖహార థాలీ ధర 10 శాతం పెరిగి రూ.30.3కి చేరగా, మాంసహార థాలీ ధర నెలవారీగా 5 శాతం పెరిగి రూ.61.2గా నమోదయ్యిందని వెల్లడించింది. ఏడాదికేడాదితో పోల్చితే శాఖహార ధరల్లో 9 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. ముఖ్యంగా ఉల్లిపాయలు, టొమాటో ధరలు వరుసగా 93 శాతం, 15 శాతం ఎగిశాయి. పప్పుల ధరలు కూడా ఏడాది ప్రాతిపదికన 21 శాతం పెరిగాయి. కాగా... ఏడాదికేడాదితో పోల్చితే మాంసహార థాలీ ధర పెరగలేదని క్రిసిల్ పేర్కొంది. వెజ్ థాలీలో రోటీ, కూరగాయలు, అన్నం, పప్పు, పెరుగు మరియు సలాడ్ ఉంటాయి. నాన్-వెజ్ థాలీలో వెజ్ థాలీకి సమానమైన ఉత్పత్తులతో పాటు పప్పు స్థానంలో బ్రాయిలర్ చికెన్‌ను పరిగణలోకి తీసుకుంటుంది.

భారతీయ భాషలను ప్రోత్సహిస్తోంది

ఎన్సీఈఆర్టీకి కేంద్రం కితాబు



న్యూఢిల్లీ : భారతీయ భాషల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణా మండలి (ఎన్సీఈఆర్టీ) శాయశక్తులా కృషి చేస్తోందని కేంద్ర ప్రభుత్వం కితాబు ఇచ్చింది. రాజ్యసభలో సీపీఐ సభ్యులు పి.సంతోష్ కుమార్, ఎలమరన్ కరీం అడిగిన ప్రశ్నకు విద్యా శాఖ సహాయ మంత్రి అన్నపూర్ణా దేవి సమాధానమిస్తూ ఎన్సీఈఆర్టీపై ప్రశంసలు కురిపించారు. పాఠ్యపుస్తకాలలో 'ఇండియా'కు బదులుగా 'భారత్' అని వాడాలని మండలి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ సిఫార్సు చేసిందా అని కమ్యూనిస్టు నేతలు ప్రశ్నించారు. ఒకవేళ అలాంటి సిఫార్సు చేసి ఉంటే ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి, ఆ నిర్ణయాల వెనుక హేతుబద్ధత ఏమిటి అనేది కూడా చెప్పాలని వారు ప్రశ్నించారు. దీనికి మంత్రి బదులిస్తూ రాజ్యాంగం 'ఇండియా', 'భారత్' అనే రెండింటినీ దేశ అధికారిక పేర్లుగా గుర్తించిందని తెలిపారు. ఆ రెండు పేర్లనూ తరచూ మార్చి చెప్పుకోవచ్చునని అన్నారు. 'రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తిని ఎన్సీఈఆర్టీ గౌరవించింది. ఈ రెండు పేర్ల మధ్య తేడా చూపలేదు. మనం వలసవాదుల కాలం నాటి ఆలోచనల నుండి బయటపడుతున్నాం. భారతీయ భాషలలో పదాలను ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తున్నాం. విద్యా శాఖ పర్యవేక్షణలో పనిచేస్తున్న స్వతంత్ర సంస్థ ఎన్సీఈఆర్టీ పాఠ్యాంశాలను, పాఠ్య పుస్తకాలను రూపొందిస్తోంది. భారతీయ భాషల వినియోగాన్ని పెంచేందుకు అది మరింత కృషి చేస్తుంది' అని వివరించారు. కాగా పాఠ్య పుస్తకాలలో 'ఇండియా'కు బదులు 'భారత్' అనే పదాన్ని ఉపయోగించాలని ఎన్సీఈఆర్టీకి చెందిన ఏడుగురు సభ్యుల కమిటీ అక్టోబరులో సిఫార్సు చేసిన విషయం తెలిసిందే.

అమెరికాలో మరోసారి కాల్పులు

వాషింగ్టన్: అమెరికాలో తుపాకీ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. తాజాగా లాస్ వేగాస్‌లో ఒక విశ్వ విద్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తి కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. కాల్పుల నుంచి తమ ప్రాణాలు కాపాడుకునేందుకు విద్యార్థులు పరుగులు తీసి సమీప గదుల్లో దాక్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వేగంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విద్యార్థులను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. అయితే కేవలం యూనివర్సిటీలో మాత్రమే కాకుండా నగరంలో మరో చోట కూడా కాల్పులు జరిగినట్లు సమాచారం. దీంతో విశ్వవిద్యాలయంతో పాటు సమీపంలోని అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా తాత్కాలికంగా మూసి వేశారు.

నూతన సంవత్సర కార్యక్రమాలకు సిద్ధంగా దుబాయ్

నవతెలంగాణ-హైదరాబాద్ : నూతన సంవత్సరానికి కౌంట్‌డౌన్ ప్రారంభమవుతున్నందున, నివాసితులు మరియు సందర్శకులను అనేక అద్భుతమైన ఈవెంట్‌లతో ఆకర్షించడానికి దుబాయ్ సిద్ధంగా ఉంది, ఇది 2024లో అడుగుపెట్టడానికి నిజంగా చిరస్మరణీయమైన మార్గాన్ని నిర్ధారిస్తుంది. ఉత్కంఠభరితమైన బాణాసంచా ప్రదర్శనల నుండి ప్రత్యేకమైన పార్టీల వరకు, నగరాన్ని ప్రకాశవంతం చేసే మరియు కొత్త అధ్యాయానికి నాంది పలికే కార్యక్రమాలను చూస్తే బుర్జ్ ఖలీఫా బాణసంచా మహోత్సవం: నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు , రాత్రిపూట మంత్రముగ్ధులను చేసే బాణసంచా ప్రదర్శన కోసం డిసెంబర్ 31న ఐకానిక్ బుర్జ్ ఖలీఫాను సందర్శించండి. బుర్జ్ ఖలీఫాలో ఈ సంవత్సరం నూతన సంవత్సర పండుగ బాణాసంచా ప్రదర్శన అతిపెద్దది మరియు గొప్పది. ఈ ప్రదర్శన UAE యొక్క నూతన సంవత్సర వేడుకల వార్షిక హైలైట్.